

8లో

## సంత్ సేవాలాల్ జన్మదిన వేడుకల్లో తుమ్మల


# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 16, ఫిబ్రవరి 2025 8 పేజీలు




- వేలు పెట్టు డబ్బులు పట్టు
- ప్రతినెల మండలంలో రూ 25 లక్షల నుండి రూ 30 లక్షలు వ్యాపారం
- కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు??
- స్టాక్ బోర్డ్ లేకుండానే రేషన్ షాపులు
- అధికారుల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి
- ప్రతినెలా ముడుపులు అందుకుంటున్న అధికారులు!

## సూత్రధారులు పాత్రధారులు

# రేషన్ డీలర్లే

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యాన్ని పందికొక్కుల మింగిస్తున్న రేషన్ డీలర్లు. పేద ప్రజలకు సక్రమంగా అందించవలసిన రేషన్ బియ్యాన్ని కాసులకి కక్కుర్తి పడి అధికార యంత్రాంగం రేషన్ డీలర్లకు ఆసరాగా మారారు. అధికార యంత్రాంగాన్ని గుప్పెట్లో పెట్టుకొని మండలంలో లక్షల రూపాయలు దండుకుంటున్న రేషన్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. పేద ప్రజలను ఆదుకోవాలనే సద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కరికి ఐదు కేజీల రేషన్ బియ్యాన్ని 10 కేజీలుగా మార్చి మూడు పూటలా పేద ప్రజల కడుపు నిమ్మేందుకు రేషన్ బియ్యాన్ని పేద ప్రజలకు ప్రభుత్వాలు అందిస్తుంటే రేషన్ డీలర్లు మాత్రం పేద ప్రజలకు అందించే బియ్యాన్ని పందికొక్కుల మెక్కిస్తున్నారని మండల ప్రజలు అంటున్నారు. పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందించవలసిన రేషన్ డీలర్లు అధిక లాభాలకు కక్కుర్తి పడి వేరే ప్రాంతాలకు తరలించి అధిక లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతినెల 4500 క్వింటాల రేషన్ బియ్యం మండలానికి ప్రభుత్వాలు అందిస్తున్నారని 20 నుండి 30 శాతం రేషన్ బియ్యం మాత్రమే ప్రజలకు ఇస్తున్నారని మిగిలిన 70 శాతం బియ్యాన్ని వేరే ప్రాంతాలకు తరలించి దళారులకు అందించి అధిక లాభాలను రేషన్ డీలర్లు పొందుతున్నారని మండలంలో ఎక్కువగా వాదనలు వినిపిస్తున్నాయి.

2లో..



## సంత్ సేవాలాల్ మహారాజ్ను ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం బంజారా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ లో గల కార్తీకవనంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహా రాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్‌ను బంజారా ఉద్యోగులు సంప్రదాయం పద్ధతిలో తలపాగా చుట్టి ఎద్దుల బండి పై వేదిక వద్దకు ఘనంగా స్వాగతం పలికారు.

2వ పేజీలో...



## జనాభా ప్రకారమే బీసీలకు

# రిజర్వేషన్లు కల్పించాలి

ఖమ్మం సూర్య బ్యూరో : బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం నాడు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు.

2లో

- విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలి
- కుల సర్వే పూర్తి స్థాయి నివేదికను అసెంబ్లీలో పెట్టాలి
- డెడికేటెట్ కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలి
- ఖమ్మంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం
- బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్‌ను ఖమ్మం జైలులో పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



ఈ ఆరోగ్య శ్రీ సేవలను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## నేటి నుండి కెవిఆర్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు

మధిర సూర్య మేజర్ న్యూస్ : ఆరోగ్యశ్రీ పథకం ద్వారా, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఆసుపత్రిలో చేరడం, శస్త్రచికిత్స, వైద్య సేవలు అందుతాయి. ఈ పథకం ద్వారా, సంవత్సరానికి రూ. 2 లక్షల వరకు ఆర్థిక రక్షణ లభిస్తుంది. ఈ పథకం ద్వారా, గుర్తించబడిన వ్యాధులకు ఎండ్-టు-ఎండ్ నగదు రహిత వైద్య సేవలు అందుతాయి. హెల్త్ ఫెయిర్‌లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో నగదు రహితంగా వైద్య సేవలు పొందవచ్చు. పేద రోగుల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా తయారు చేయబడింది.

2లో

## నేటి నుండి కెవిఆర్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు

మొదటి పేజీ తరువాయి

ఈ పథకం వైద్య సేవలను అందించడం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల నుండి సేవా ప్రదాతల నెట్‌వర్క్ ద్వారా ఎంపానెల్ చేయబడింది పథకం. అలాంటి ఈ పథకాన్ని మధిర నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా స్థానిక కె.వి.ఆర్ హాస్పిటల్ నందు అందుబాటులోకి రానున్నాయి. నేడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించను నట్లు హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డా. కోటా రాంబాబు తెలిపారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి





అనంతరం కలెక్టర్ సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితవు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని, దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి తో కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు, జిజిహెచ్ ఆర్ఎంఓ రమేష్, బంజారా వైద్యులు , వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆకాశవాణిలో ఘనంగా రేడియో కిసాన్ దివాస్

### ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం రైతులకు లాభం

### కృషి విజ్ఞాన కేంద్రం కో- ఆర్డినేటర్స్





**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఆకాశవాణి ద్వారా రైతులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో లాభదాయకమని, రేడియో ద్వారా ప్రసారం చేస్తున్న వ్యవసాయ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి. లక్ష్మీనారాయణమ్మ, వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కె.రవికుమార్ అన్నారు. శనివారం ఆకాశవాణి కిసాన్ దివస్ సందర్భంగా కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రంలో ఘనంగా కిసాన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం హెడ్ బైరి శ్రీనివాసన్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా రేడియో ద్వారా రైతులకు అందిస్తున్న వ్యవసాయ కార్యక్రమాల ద్వారా రైతుల్లో ఆసక్తిని, చైతన్యాన్ని కలిగిస్తున్న ఆకాశవాణి కి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రైతు ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. రేడియో ద్వారా ప్రసారమవుతున్న కార్యక్రమాల వలన వ్యవసాయంలో వస్తున్న మార్పులు, సాంకేతిక పద్ధతులను వివరించడం ద్వారా పంటల సరళలో మార్పు వచ్చిందని, అధిక పంటలు దిగుబడులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ ప్రబలుతున్న నేపథ్యంలో కోళ్ల పెంపకం దారులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, ఈ వ్యాధికి టీకా లేదని తెలిపారు. ముందస్తు చర్యలు, ఫామ్ లను శుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధిని దూరంగా ఉంచవచ్చునని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే కోళ్ల పెంపకం దారులు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కిసాన్ దివాస్ పురస్కరించుకొని పలువురు అభ్యుదయ రైతులను ఆకాశవాణి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు, మొక్కల పెంపకం దారుడు సూర్యా రాజశేఖర్, కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వి. చైతన్య, కొత్తగూడెం పశువైద్యాధికారి డాక్టర్ జి. ఆనందరావు, కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ కొలిపాక శంకరరావు, ప్రోగ్రామ్స్, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూత్రధారులు పాత్రధారులు రేషన్ డీలర్లే

మొదటి పేజీ తరువాయి

రేషన్ షాపుల్లో కనీసం స్టాక్ బోర్డ్ కూడా లేకుండా రేషన్ షాపులను నడిపిస్తున్నారని ప్రతి రేషన్ షాపుల్లో స్టాక్ బోర్డ్ కంపల్సరీ మెయింటెనెన్స్ చేయాల్సి ఉంటున్నప్పటికీ ఎవరికి స్టాక్ వివరాలు తెలియకూడదు అనే ఉద్దేశంతోనే రేషన్ డీలర్లు స్టాక్ బోర్డ్ ఏర్పరచుకోవడమే మరిచారని మండల ప్రజలు తెలుపుతున్నారు. మండలంలోని ప్రతి రేషన్ షాపులను పర్యవేక్షించవలసిన సివిల్ సప్లయర్ రెవెన్యూ అధికారులు మాత్రం కాసులకు కక్కుర్తి పడి పర్యవేక్షణ మరిచారని మండల ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. అధికార యంత్రాంగానికి ప్రతి నెల ముడుపులు అందిస్తున్నామని రేషన్ డీలర్లు బహిర్గతంగా చెప్పుకుంటూ మమ్మల్ని ఎవరు ఏమి చేయగలరని అంటున్నారు. నియమ నియమావళిని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ముడుపులు అందుకొని రేషన్ డీలర్లకు వత్తాసు పలుకుతున్నారని మండల ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రేషన్ డీలర్లు ఒక్కసారిగా వందల క్వింటాల రేషన్ బియ్యాన్ని బయటికి తరలిస్తున్నప్పటికీ అధికార యంత్రాంగానికి తెలిసినా తెలియనట్టుగా వ్యవహరిస్తుండడంతో మండల ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. రేషన్ డీలర్లు ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని డీలర్లు తమకు ఇష్టం వచ్చినట్లుగా రేషన్ షాపులను తెరుస్తున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే మీ రేషన్ కార్డుని డిలీట్ చేపిస్తామని రేషన్ డీలర్లు బెదిరిస్తున్నారని మండల ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ అధికార యంత్రాంగం పేద ప్రజలకు సక్రమంగా రేషన్ బియ్యాన్ని అందించవలసిన బాధ్యత ఉన్నప్పటికీ ఉదాశీనత చూపడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది రేషన్ డీలర్లు రేషన్ షాపులు ఎప్పుడు ఓపెన్ చేస్తారో కూడా తెలియడం లేదని అటువంటి రేషన్ డీలర్ల పై పెనాల్టీ వేసిన దాఖలు లేవని మరి అధికార యంత్రాంగం ఎవరి కోసం పని చేస్తుందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రేషన్ డీలర్లు వేలిముద్రవించుకొని ఒక కిలో రేషన్ బియ్యానికి రూ 5ల చొప్పున వెలగట్టి డబ్బులు ఇచ్చి పంపిస్తున్నారని వాదనలు మండలంలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రజలు వేలిముద్ర పెట్టే సమయంలో కాటాపై వారికి వెళ్లవలసిన రేషన్ బియ్యం పెట్టవలసి ఉంటుంది కానీ దానికి బదులు వాళ్లకి వెళ్ళవలసిన బియ్యం బదులు తూకం రాళ్లను పైన పెట్టి వేలిముద్ర వేయించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేలుకొని ప్రజలకు చేరవలసిన రేషన్ బియ్యాన్ని సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల అవకతవకలకు పాల్పడుతున్న రేషన్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

## జనాభా ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి














మొదటి పేజీ తరువాయి

అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే... ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారు ? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు. గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తెల్సుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఈ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు. అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపించిన బీఆర్ఎస్ కార్యకర్త లక్కినేని సురేందర్ ను ఖమ్మం జైలులో శనివారం నాడు ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసీఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్నీ, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామని, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

# మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్‌)**– ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అశ్వారావుపేట పట్టణం చిన్నంశెట్టి బజార్ కు చెందిన మన్యం శివ కుటుంబానికి శనివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. సంఘం ద్వారా సేకరించిన విరాళాలు రూ.31,500, మన అశ్వారావుపేట గ్రూపు ద్వారా సేకరించిన రూ.15,500లు, చిన్నంశెట్టి బజార్ యూత్ ద్వారా సేకరించిన రూ.3వేలు ఇలా మొత్తం రూ.50 వేల రూపాయల నగదును శనివారం శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు, మున్నూరు కాపు మండల యువజన అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు పసుపులేటి రామస్వామి నాయుడు, సభ్యులు మట్లకుంట కామేశ్వరరావు, కర్నాటి నాగేశ్వరరావు, తిరుమల శెట్టి అప్పారావు, శెట్టిపల్లి రఘురాం, గుండెపునేని ఉపేంద్ర రావు, తిరునాటి సంజయ్ కుమార్, స్నేహిత్ నాయుడు, బండి మనోజ్, ఈదర సాయి తదితరులు పాల్గొన్నారు.

# జెసిబితో కాల్వల క్లీనింగ్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– స్థానిక 16వ వార్డులోని పెద్ద కాలువలో గత ఎంతో కాలం నుండి పెరుకు పోయిన స్లిడ్ ను జెసిబి సహాయంతో క్లీన్ చేయించారు. తొలుత ఈ విషయం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ దృష్టికి రావడంతో తానే వెళ్లి కాలువను పరిశీలించారు. మున్సిపల్ వర్కర్లు ఈ కాలువను క్లీన్ చేయలేరని తెలిసి జెసిబి ని. రప్పించి క్లీన్ చేయించారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘన్ శ్యామ్ లాహోటి మృతి

### సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కోరం, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)** – ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఘన్ శ్యామ్ లాహోటి గత కొన్ని రోజులుగా అనారోగ్యంగా ఉంటూ శుక్రవారం రాత్రి ఆమ్ బజార్ లోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు.గత 50 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడైన లాహోటి మరణ వార్త ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మాజీ మంత్రులు శీలం సిద్దారెడ్డి, సంభాని చంద్రశేఖర్ లతో సాన్నిహిత సంబంధాలు కలిగిన లాహోటి కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో ఎంతో చురుకుగా ఉండేవాడు. ఆనాటి ఎమ్మెల్యే, ఎంపీ, మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రచార బాధ్యతలు స్వీకరించి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసేవారు.

### నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గన్ శ్యామ్ లాహోటి మృతిపట్ల ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లాహోటితో తనకు గల అనుబంధాలను తెలియజేశారు. మార్వాడి కుటుంబంలో జన్మించిన లాహోటి కాంగ్రెస్ పార్టీకి ఎలలేని సేవలు చేశారని వారు కొనియాడారు. పార్టీ క్యాడర్ కు ఏ ఇబ్బంది వచ్చినా తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి సమస్యలను పరిష్కరించేవారని అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని, ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### గోచికొండ దంపతుల ప్రగాఢ సంతాపం

కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త అయిన గన్ శ్యామ్ లాహోటీ మరణ వార్త తమను విస్మయానికి గురి చేసిందని టిపిసిసి మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోచికొండ సత్యనారాయణ లు అన్నారు.ఎప్పుడు చిరునవ్వుతో ఉండేవారని,కాంగ్రెస్ పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందని అన్నారు.

# ఘనంగా సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి

### భక్తిప్రపత్తులతో భోగ్ భండార కార్యక్రమం



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్‌)**– మండల కేంద్రం అశ్వారావుపేటలో సత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. సేవాలాల్ జయంతి పురస్కరించుకొని స్థానిక ఉపాధ్యాయుడు హలావత్ హరిబాబు ఇంటి వద్ద మండలంలోని బంజారా సోదరీ సోదరులు అందరూ కలిసి భోగ్ బండారో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముందుగా గోధుమ రవ్వ, నెయ్యి, జీడిపప్పు మొదలైన పదార్థాలతో తయారు చేయబడిన నైవేద్యాన్ని తయారు చేసి హోమగుండంలో సేవాలాల్ మహారాజ్ కి భోగ్ రూపంలో అగ్నికి సమర్పించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని ఈ సమాజం శ్రేయస్కరంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఇస్లావత్ రమేష్, సేల్స్ మెన్ భూక్య కృష్ణ, తేజావత్ వెంకన్న, భూక్య శోభన్‌బాబు, జరబ్లా వినోద్, కునుసోత్ గగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహరత్నం చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకుల నివాళి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – జూలూరుపాడుకి చెందిన పెరుమళ్ళ శ్రీనివాస్ (వానం) వారి తల్లి నరసింహరత్నం ఇటీవల మరణించారు.ఆమె దశదిన (ఇష్టబంతి) కార్యక్రమం వారి కుటుంబ సభ్యులు శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ పాల్గొని నరసింహరత్నం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె కుమారుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చావా వెంకటరామారావు, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, మద్దిశెట్టి ప్రకాష్, తాళ్లూరి రామారావు, బానోత్ శంకర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# లౌకిక ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకై చలో ఢిల్లీ నీ జయప్రదం చేయండి

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– దేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ ఫాసిజం ప్రమాదకరంగా ముంచుకొస్తున్న ఈ సమయంలో శ్రమ జీవుల ఐక్యతతో హిందుత్వ శక్తులను ఓడించి లౌకిక ప్రజాస్వామ్యం నిలబెట్టేందుకు ఉద్యమించాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. దీనిలో భాగంగా ఢిల్లీలో జరిగే సదస్సు జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అందరూ సుఖపడాలని సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూ ఈ పదేళ్ల కాలంలో మోడీ తియ్యని నినాదం ఇస్తూ దేశ ప్రజల గొంతు నొక్కుతున్నారని వాస్తవానికి మోడీ ఇచ్చే నినాదంలో కార్పొరేట్ కా సాత్ కార్పొరేట్ కా వికాస్ అని రుజువు అయిందని వారు అన్నారు. ఎందుకంటే మోడీ ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ ముందు విడుదల చేసిన ఆర్థిక సర్వే పత్రం పరిశీలిస్తే కంపెనీల లాభాలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయని గత సంవత్సరంలో కార్పొరేట్ లాభాలు 22 శాతం పెరిగిందంటే మోడీ పాలన ఆర్థిక అభివృద్ధి నమూనా బిలియన్లకు అతి సంపన్నులకు మాత్రమే ఉపయోగపడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పాలన అభివృద్ధి వ్యవసాయ కూలీలు,భూమిలేని పేద రైతులు,చిన్న సన్నకారు రైతులకు,అంగన్వాడీ, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు, పేద, దిగువ, మధ్యతరగతి వర్గాలకు ఏమాత్రం ఉపయోగపడడం లేదని వారు ఎద్దేవ చేశారు. మనదేశంలో అన్నదాతకు కనీస మద్దతు ధర ఇవ్వడానికి మోడీ పాలన మొండిగా నిరాకరిస్తూ నిస్సిగ్గుగా రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నితీష్ కుమార్ ప్రభుత్వానికి సిగ్గు లేకుండా గరిష్ట ఆర్థిక మద్దతును కల్పిస్తూ బీహార్ కు బడ్జెట్లో చాలా ఉదారంగా అధిక బడ్జెట్ ను కేటాయించారని వారు తెలిపారు. ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ పరివార శక్తులకు ప్రతినిధిగా ఉన్న మోడీ ప్రభుత్వం లౌకికవాదంపై దాడులు కొనసాగిస్తూ మత ధృవీకరణ అన్ని విధాలుగా ప్రోత్సహించడం చేస్తున్నారని ఇది భారతదేశ అస్తిత్వానికి ప్రమాదకరమని దీనికి వ్యతిరేకంగా భారతదేశ ప్రజలు సమిష్టిగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. మోడీ నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై ఈనెల 28వ తేదీన ఢిల్లీలో సదస్సు నిర్వహిస్తున్నామని దీనిని ప్రజలు ప్రజాస్వామికవాదులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు అజ్మీర బిచ్చ,పూణెం కుమార్, బుర్ర వెంకన్న ,సావిత్రి, బుర్ర రాఘవులు,పాయం వెంకన్న,శ్రీరాం కోటయ్య, వాంకుడోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గన్ శ్యామ్ లాహోటి మృతి పట్ల బిజెపి నాయకుల సంతాపం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– ఇల్లందు పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గన్ శ్యామ్ లాహటి మృతి పట్ల భారతీయ జనతా పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు కొల్లి సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు, నాయకులు మావునూరి మాధవ్, శాసనల రామయ్య, దోమల మహేష్, రావెళ్ల నాగరాజు, శ్రీనివాస్ తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. లాహోటి మంచి వ్యక్తిత్వం గల మనిషిని, చిరునవ్వుతో ఎప్పుడూ ఉండేవారని, అనారోగ్య మూలంగా చనిపోవడం తమకు ఎంతో బాధ కలిగిస్తున్నదని వారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా ప్రార్థిస్తున్నామని తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**– బంజారాల ఆరాధ్యదైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకుని శనివారం మండలంలోని పాపకొల్లు బంజారా సోదరులు ఘనంగా నిర్వహించారు.గ్రామ సాదు సంతుల ఆధ్వర్యంలో భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ సేవాలాల్ మహారాజ్ ను భక్తిశ్రద్ధలతో కొలిచారు.మండలంలోని పలు గ్రామాల్లో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో వివిధ గ్రామాల బంజారా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి కుక్కలను పట్టుకెళ్లిన మున్సిపల్ సిబ్బంది

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– ఇల్లందు పట్టణ విధుల్లో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న వీధి కుక్కలను మున్సిపల్ సిబ్బంది పట్టుకుని కొత్తగూడెం డాగ్ కేర్ సెంటర్కు తరలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణంలోని 4,5,6,19 వ వార్డులోని కుక్కలను పట్టి కొత్తగూడెం తరలించినట్లు తెలిపారు.



# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు, కాలనీలు, కమ్యూనిటీ లలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పరిధిలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు,కాలనీలు, ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశ్రమల యాజమాన్యాలు, వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందన్నారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# హామీలనువిస్మరించినకాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న తర్వాత హామీలను అమలు చేయడంలో విఫలమైందని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ లు ప్రభుత్వం పై పోరాటం తమ పార్టీ ఆధ్వర్యంలో చేస్తామని తెలిపారు.సిపిఐ ఎంఎల్( న్యూడెమోక్రసీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్లను శనివారం టేకులపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు,. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అమలు కాని ,అనేక హామీలను ప్రజలకు ఇచ్చి, అందులో 6 గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేస్తామని, ఆరు గ్యారెంటీ ల పేరుతో ఎన్నికల ప్రణాళికను ప్రజల ముందు ఉంచి, ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన తర్వాత ఆరు హామీలను అటకెక్కించిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలకై ,ఈనెల 20న హైదరాబాదులో జరుగు ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హామీల అమలకై ప్రజలు, కార్మిక వర్గం హైదరాబాదులో కదం తోక్కాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జా, భూక్య నర్సింగ్ , గుగులోత్ రామచందర్,ఎట్టి నరసింహారావు ,కోడెం రవి,బోడ మంచా,మంగీలాల్ ,బాలు,పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, మండల కార్యదర్శి. తోటకూరి సతీష్ తదితరులుపాల్గొన్నారు.

# వెంగళరావు కాలనీలో 2000 మందికి అన్నదాన కార్యక్రమం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని వెంగళరావు కాలనీలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 286వ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ జయంతి ఉత్సవాల్లో భాగంగా సేవాలాల్ సేవా సమితి వెంగళరావు కాలనీ కమిటీ వారు 2000 మందితో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం గౌరవ ముఖ్య సలహాదారులు హెూలీ శ్రీను దుర్గాప్రసాద్ హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్ నాయక్ నాగేంద్రబాబు వెంకటేష్ నాగరాజు శరత్ నంద శ్రీశైలం లింగయ్య నాయక్, సురేష్ బాలు, బానోత్ బాలు, కిషన్, బాలాజీ, చంద్రు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలి

### జాతీయ క్రీడల్లో రాణించిన సింధు

### ఘనంగా సన్మానించైనా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల ఫిబ్రవరి 9న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన 38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా 4'''100 రిలే అథ్లెటిక్ విభాగంలో జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఐడిఓసి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికితీయాలని అన్నారు. జాతీయస్థాయిలో జిల్లా క్రీడలకు గుర్తింపు తెచ్చిన ఇందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి రూ 25వేలు చెక్కును అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్, తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి ఎం.పరంధామ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, న్యూ స్టార్ క్లబ్ ప్రెసిడెంట్ సీనియర్ ప్లేయర్ ఎండి బాబ్జి, కార్యాలయ సిబ్బంది తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో కరెంట్ సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు

### ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తు,నూతన కరెంట్ పోల్స్ ఏర్పాటు

### పనులను పర్యవేక్షించిన ఏఈ సోమనపల్లి సతీష్





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండల విద్యుత్ శాఖ పలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మత్తులు,అవసరమైన చోట నూతన కరెంటు స్తంభాలను ఏర్పాటు చేస్తోంది.మండల కరెంట్ ఏఈ సోమనపల్లి సతీష్ పర్యవేక్షణలో సిబ్బంది శనివారం మండల కేంద్రంలో పలు ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మత్తులు చేసారు.ఏఈ సతీష్ మాట్లాడుతూ మండల పరిధిలోని పలు ట్రాన్స్ఫార్మర్లు తరచూ మరమ్మతులకు గురవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వాటి స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పలుచోట్ల నూతన కరెంటు స్తంభాలను చేశామని, మరికొన్ని చోట్ల చేయాల్సి ఉందన్నారు. విద్యుత్ శాఖ వారు మరమ్మత్తుల చేపట్టే సమయంలో మండల ప్రజలు సహకరించాలని ఏ సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేపూరి నరసింహారావు, అసిస్టెంట్ లైన్ మెన్ భాస్కర్ రావు, లైన్ మెన్ వినోద్, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

# శివరాత్రి మహెూత్సవానికి ముస్తాబవుతున్న శివాలయం







### 23 అడుగుల రాతి ధ్వజస్తంభం

### మణుగూరు డివిజన్లోనే ఒకే ఒక్క దుగినేపల్లి శివాలయం

### శివ కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**పినపాక, సూర్య (మేజర్ న్యూస్ )–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక మండల పరిధిలో దుగినేపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో 2017 ఏప్రిల్ 29వ తేదిన విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ఆ గుడిలో 23 అడుగుల రాతి ధ్వజస్తంభం మణుగూరు డివిజన్లో మొదటిగా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి పౌర్ణమి రోజున శివలింగం మీదా సూర్యకిరణాలు పడతాయి. శివలింగము ఓంకారేశ్వరం అనే గ్రామం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నుండి తేవడం జరిగింది. ఇది చెక్కిన లింగం కాదు వాటర్ ప్రవాహానికి లింగంగా ఏర్పడినది. దీనిని నర్మదా బాణం అంటారు, ఈ గుడి పైన ఉన్న కలశాలు తమిళనాడు రాష్ట్రంలోని కుంభకోణం విలేజ్ లో నుండి తేవడం జరిగింది. ఈ ఆలయంలో అమ్మవారు గుడి, నవగ్రహాలు, వినాయకుడు, శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలు కలవు. ఈ ఆలయంలో గోశాల కలదు. ఈ ఆలయం ముందు ఉత్తరం వైపు నీటి ప్రభావం ఉంటుంది. పెళ్లి కాని వారు శని పూజ చేసిన వెంటనే పెళ్లిళ్లు అవుతున్నాయని భక్తుల నమ్మకం. ఆలయంలో కార్తీకమాసంలో కార్తీక పౌర్ణమి రోజు నాలు నుండి వేల మంది దర్శనం జరుగుతుంది. అదేవిధంగా కార్తీక మాసం లో ఆకాశదీపం ఏర్పాటు చేయడం జరుగుతుంది. శివరాత్రి రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారు 10 వేల మంది భక్తులు రావడం జరుగుతుంది. శివరాత్రి రోజున సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఐదు నుంచి ఆరు క్వింటాల బియ్యంతో అన్నదానం జరుగుతుంది. చిన్నపిల్లలచే కోలాట కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ ఆలయమునకు దోమడ, బ్రాహ్మణపల్లి, తక్కల్లగూడెం కిష్టాపురం రామవరం కొత్తూరు జానంపేట శేగర్షల టీ కొత్తగూడెం మల్లారం, రాజుపేట పాండురంగాపురం సింగిరెడ్డిపల్లి ఆకినపల్లి మల్లారం, రాజుపేట గ్రామం నుంచి భక్తులు వచ్చి శివ కళ్యాణం తిలకిస్తారు.

# టేకులపల్లి లోఘనంగాసేవాలాల్ మహారాజ్ జయంతి





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని పలు గ్రామాలలో శ్రీ సంతు సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడారు. టేకులపల్లి మండలం వ్యాప్తంగా శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరం అన్నారు. మండల కేంద్రంలోని సేవాఘడ్, గోల్యాతండాల్లో జరిగిన మహా భోగ్ భండారో, సద్భావన సభ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో భోగ్ భాండారో నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గోలియా తండ లో జరిగిన సభలో సేవలాల్ మహారాజ్ క్యాలెండర్ ను యూనిట్ ఐటిసి ఎల్కేజీ సైలేందర్ సింగ్, జనరల్ మేనేజర్ శ్యామ్ కిరణ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, రెడ్యా నాయక్, పోషాలు, ఉదయ్, భూక్యా నాగేశ్వరావు , శంకర్, బొడా రమేష్, పకిరా, భూక్యా రమేష్ టీచర్, భూక్య రమేష్, గ్రామస్తులు, గోలియా తండ ఆలయ కమిటీ నిర్వాహకులు ఇస్లావత్ నామానాయక్, చైర్మన్ ఇస్లావత్ సాయి, బానోత్ బాలాజీ రావు నాయక్, భూక్యా సైదులు, రమేష్, చందు, సేవాలాల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పొలం బాట కార్యక్రమంలో విద్యుత్ అధికార్లు బిజీ - బిజీ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 14 :**
63 కే వి ఏ ట్రాన్స్ఫార్మర్ 55 - 04 పరిధిలో విద్యుత్ సిబ్బంది పొలం బాట కార్యక్రమంలో భాగం గా రైతులతో బిజీ బిజీ గా గడిపారు. అందులో భాగంగానే అధికార్లు రైతులకు విద్యుత్ గురించి తగు జాగ్రత్తలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆంబోతుకి అంత్యక్రియలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పెనుబల్లి మండలం కారాయి గూడెం గ్రామానికి చెందిన ఆంబోతు ఎద్దు శుక్రవారం రాత్రి మృతి చెందింది. ఆంబోతు కి గ్రామస్తులు సాంప్రదాయ రీతిలో భక్తి శ్రద్ధలతో గ్రామంలో ఊరేగిస్తూ అంత్య క్రియలు నిర్వహించారు. పాత కారాయ గూడెం శ్రీకృష్ణ దేవాలయ ప్రతిష్ట సం దర్భంగా 2013 సంవత్సరంలో గిత్తను ఆంబోతుగా వదిలారు. 14 సంవత్సరాలు కలిగిన ఆంబోతుని గుర్తుతె లియని వాహనం ఇటీవల ఢీకొనడంతో కాయాలపాలయి అస్వస్థకు గురై పెనుబల్లి ప్రభుత్వాసుపత్రి వద్ద పడి ఉండడంతో గమనించిన ప్రభుత్వ ఆసుపత్రి 108 సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది వెటర్నరీ వైద్యుల సహాయంతో ఆంబోతు ఎద్దుకి చికిత్స అందించారు. అనంతరం పాత కారాయగూడెం గ్రామస్తులు గ్రామానికి తీసుకువెళ్లారు. అప్పటినుండి ఆంబోతు కి వైద్య సహాయం అందిస్తున్న ఫలితం లేకపోవడంతో శుక్రవారం ఆంబోతు తీవ్ర అస్వస్థకు గురై మృతి చెందింది. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిగా అంతిక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు ఇస్లామిక్ బహిరంగ సభ

### -ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఇదారా తాలీముల్ ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5:30 గం.కు నగర శివారు గొల్లగూడెంలోని మదర్సాలో గొప్ప ఇస్లామిక్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ తెలిపారు. ట్రస్ట్ 8 వార్శికోత్సవ సందర్భంగా జరిగే సభలో.. ఖురాన్ మీ నుండి ఏమి కోరుకుంటుంది..! అనే అంశంపై ప్రముఖ ఇస్లాం ఆధ్యాత్మిక పండితులు మహ్మద్ అబ్దుల్ ఖవీ ప్రధాన ఉపన్యాసం చేస్తారని పేర్కొన్నారు. ఆయనతో పాటు తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగ కర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంగా తమ మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 11 మంది విద్యార్థులకు అతిధుల చేత సన్మానం ఉంటుందన్నారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంతో పాటు పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ కోరారు.

## అక్రమ రేషన్ బియ్యం రవాణాపై ఉక్కు పాదం

### - సుమారు 50 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత.
### -పోలీసుల అదుపులో ఇద్దరు వ్యక్తులు, రెండు మినీ లారీలు సీజ్




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పేదవాడి వియ్యం అక్రమ రమాణాపై వియ్యం బంజర పోలీసులు కోరడా జుళిపించారు. పెనుబల్లి మండలంలో టేకులపల్లి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని బియ్యం రవాణా చేస్తున్న రెండు మినీ లారీలను సీజ్ చేశారు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. శుక్రవారం రాత్రి టేకులపల్లి నుండి కుప్పెనకుంట్ల వెళ్లే రోడ్డులో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో విఎం బంజర్ ఎస్ ఐ కే. వెంకటేష్ తన సిబ్బందితో దాడి చేసి రెండు మినీ లారీలు ఉన్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. డిటి సత్యనారాయణ తెలిపిన ప్రకారం ముత్తగూడెం వద్ద నుండి లోడు చేసుకుని టేకులపల్లి వద్ద మరో మినీ లారీలోకి లోడ్ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. ఒక మినీ లారీలో 98 బస్తాలు,మరో మినీ లారీలో 16 బస్తాలు మొత్తం 114 బస్తాల్లోని రేషన్ బియ్యం సుమారు 50 క్వింటాళ్లు ఉంటుందని ఇద్దరు వ్యక్తులపై నమోదు చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఆంధ్రాలోని జయంతి కేంద్రంగా పెనుబల్లి మండలంలోని కొందరు దళారులతో కుమ్మక్కై రేషన్ బియ్యాన్ని ఆంధ్రకి తరలిస్తూ పేదవాడి పొట్టను కొట్టి లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు అన్న విమర్శలు పెనుబల్లి మండల ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు, విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమ రవాణా పై అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నా కొందరి దళారుల సహకారంతో రేషన్ బియ్యం దందా యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు మరింత దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మహాశివరాత్రి మహెూత్సవానికి ఏర్పాట్లు

### - పరిశీలించిన మట్ట దయానంద్.
### - ముందస్తు చర్యలపై అధికారులకు సూచనలు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పెనుబల్లి మండలం నీలాద్రి లో ఈ నేల 26 వ తారీకు మహా శివరాత్రి పండుగ సందర్భంగా నీలాద్రి లో తిరునాళ్ల మహెూత్సవ ఏర్పాట్లును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించారు. నీలాద్రి ఆలయ ఆలయ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, ఆలయ ఈవో రమణ, ఆలయ డైరెక్టర్ లతో కలిసి శివరాత్రి పండుగ ఏర్పాట్లు వివరాలు తెలుసుకొని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం ఏర్పడు కుండా అన్ని ఏర్పాట్లు చూడాలి అని తెలిపారు. త్రాగునిరు, దర్శనం ఏర్పాట్లు, ట్రాఫిక్, దుకాణలు, పరిశు భ్రత, పార్కింగ్, అన్నదాన ఏర్పాటు, విశ్రాంతి ఏర్పాటు, స్నానం ఏర్పాట్లు మహిళలకు స్నానం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు, టాయిలెట్స్, ప్రసాదం కౌంటర్ లు, భక్తులకు ప్రయాణ బస్ సౌకర్యం గురించి ముందస్తు జాగ్రత్త లు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## నేటి నుండి కెవిఆర్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు

### -ఈ ఆరోగ్య శ్రీ సేవలను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**మధిర సూర్య మేజర్ న్యూస్**
ఆరోగ్యశ్రీ పథకం ద్వారా, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఆసుపత్రిలో చేం ˇడం, శస్త్రచికిత్స, వైద్య సేవలు అందుతాయి. ఈ పథకం ద్వారా, సంవత్సరానికి రూ. 2 లక్షల వరకు ఆర్థిక రక్షణ లభిస్తుంది. ఈ పథకం ద్వారా, గుర్తించబడిన వ్యాధులకు ఎండ్-టు-ఎండ్ నగదు రహిత వైద్య సేవలు అందుతాయి. హెల్త్ ఫెయిర్‌లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో నగదు రహితంగా వైద్య సేవలు పొందవచ్చు. పేద రోగుల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా తయారు చేయబడింది ఈ పథకం వైద్య సేవలను అందించడం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల నుండి సేవా ప్రదాతల నెట్‌వర్క్ ద్వారా ఎంపానెల్ చేయబడింది పథకం. అలాంటి ఈ పథకాన్ని మధిర నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా స్థానిక కె.వి.ఆర్ హాస్పిటల్ నందు అందుబాటు లోకి రానున్నాయి. నేడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించను నట్లు హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డా. కోటా రాంబాబు తెలిపారు.

## స్థానిక సంస్థల్లో బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి

### -సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని



**ఖమ్మం, ఫిబ్రవరి 15, 2025 (శనివారం):**
కుల గణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటి, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయటం వలన ఉపయోగం ఉండదన్నారు. చట్టం చేయటం ద్వారానే బిసి లకు న్యాయం జరుగుతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం కుల గణనను వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. బిసిలకు అన్యాయం చేస్తున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమన్నారు. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కలు, కుల గణన చేపట్టాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. బిజెపి నాయకులు ఇక్కడ బిసిల గురించి మొసలి కన్నీరు కార్చటం కాదు, బిసిలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్ర మోడీని ఒప్పించి దేశవ్యాపితంగా కుల గణన చేపట్టాలని ఆయన సవాల్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్చి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, క్వింటాల్‌కు కనీసం 25 వేల రూ.లు ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం వచ్చే బడ్జెట్‌లో తగిన విధంగా నిధులు కేటాయించాలన్నారు. బడ్జెట్‌లో నిధులు యివ్వకుంటే ప్రభుత్వానికి నిరసనలు తప్పవన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాల్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల అభివృద్ధే లక్ష్యంగా.....

## – తెలంగాణ ప్రభుత్వం కృషి, – ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు.

## – ముఖ్యఅతిథిగా డాక్టర్ మట్టా దయానంద్







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

గిరిజన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం గంగాదేవి పాడు గ్రామంలో నియోజకవర్గస్థాయిలో భారీ ఏర్పాట్లతో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని తండాల ప్రజలు భారీగా హాజరై జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ హాజరయ్యారు. నియోజకవర్గ లంబాడ పెద్దలతో డాక్టర్ మట్టా దయానంద్ హెూమం వెలిగించి సేవాలాల్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట దయానంద్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా లంబాడి జాతిని ఐక్యం చేస్తూ లంబాడాల తండాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. లంబాడీలు సంచార జాతులుగా గోవులతో జీవనం సాగిస్తూ బ్రిటిష్ ముస్లింల పాలకుల హయాంలో మతం మార్పులను అడ్డుకున్నారని తెలిపారు. లంబాడీలు సున్నిత మనస్కులని నిజాయితీగా జీవిస్తారని అన్నారు. సంత్ సేవాలాల్ చిన్నప్పుడు నుంచి సేవా గుణం కలిగి ఉండేవారని ఆకలిగా ఉన్నవారికి అన్నం పెట్టడమే ప్రధాన లక్ష్యంగా లంబాడా జాతి అభివృద్ధికి సంత్ సేవాలాల్ చేసిన సేవలను కొనియాడారు. లంబాడి జాతుల హక్కుల కోసం, సామాజికంగా ఆర్థికంగా నాగరిక సమాజంలో సమానంగా జీవించేందుకు చేసిన సేవలకు ఆయనను లంబాడిలు ఆరాధ్య దైవంగా పూజిస్తున్నారని తెలిపారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రామ్ జీ నాయక్ తండాలో జన్మించిన సంత్ సేవాలాల్ 1806 డిసెంబర్ 4 మహారాష్ట్రలో పరమపదించారని తెలిపారు. సేవాలాల్ ఆశయాలను అన్ని వర్గాల ప్రజలు ఆచరించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనులకు అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అందులో భాగంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా ప్రకటించి ప్రభుత్వపరంగా నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ మట్టా దయానంద్ వివరించారు. ఈ సందర్భంగా లంబాడి గిరిజన పెద్దలు మాట్లాడుతూ... అధికారం గా జయంతి ఉత్సవాలను జరపడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఊరు రా సేవాలాల్ గుడిలను నిర్మించాలని కోరారు. లంబాడి జాతి ఏకతాటిపై నిలిచి లంబాడి హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. లంబాడి జాతి అందరినీ మనస్ఫూర్తిగా నమ్ముతారని అన్నారు. గోవులని పెంచి పూజించి జీవిస్తారని కల్మషం లేని గోవులవంటి వారు లంబాడీలని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. వి ఎం బంజర్ గ్రామంలోని సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో డాక్టర్ మట్టా దయానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజశేఖర్, తాసిల్దార్ లు ఎంపీడీవో అన్నపూర్ణ, డీఎంహెచ్వో కళావతి, ఎంపీ ఉపెంద్రయ్య, బానోతు జగన్, మాలోత్ రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, భాగం నీరజ, రాజబోయిన కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కోటేశ్వరావు, నారాయణవరపు శ్రీనివాసరావు, భూక్యా ప్రసాద్, మేకతొట్టి కాంతయ్య, కాకా వెంకటేశ్వర్లు, గోగినేని రమేష్, మెట్టపల్లి కిరణ్ కుమార్, వంగ నిరంజన్ గౌడ్, కావిటి శ్రీను, సురేష్ నాయక్, ఇతర గ్రామాల లంబాడి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో నీటీ ఎద్దడికీ గురౌతున్న మొక్కజొన్న పంటలను శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర తో కలిసి ఆయన పరిశీలించారు. ప్రస్తుత పంటల పరిస్థితులను గురించి స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో సాగునీరు అందకపోతే మొక్కజొన్న పంటలు దెబ్బ తినే పరిస్థితి ఉందని రైతులు అధికారులకు తెలిపారు. సాగునీరును అదనంగా విడుదల చేస్తే తమ పంటలకు నీటి ఎద్దడి ఉండదన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ మూడు రోజుల్లో నీటిపారుదల శాఖ అధికారులు సాగునీటి విడుదల చేస్తారని, మీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని, సాగునీరు వృధా కాకుండా సద్వినియోగపరుచుకోవాలని రైతులకు సూచించారు. మొక్కజొన్న పంటలలో ఎక్కడైనా వడబడినట్లు అనిపిస్తే తక్కువ మోతాదులో యూరియా ద్రావకాన్ని పిచికారి చేయాలన్నారు.. సాగు భూముల్లో భాస్వర నిల్వలు ఉన్నాయని పై పాటుగా కాంప్లెక్స్ ఎరువులు వేయరాదని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్, ఏఈఓ రజిత, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి చేయూతగా మధు బాబు టీం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఓ యాచకుడు, దివ్యాంగుడు యాజక వృత్తి చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు. ఇతనికి గతంలో లారీ యాక్సిడెంట్ అయ్యి కాలు పూర్తిగా తొలగించారు. దిక్కుమొక్కు లేక యాచకవృత్తితో ఉండగా, నడిచేందుకు కూడా ఇబ్బంది పడుతూ ఉండటంతో, గమనించిన గ్రామస్తులు స్టాండ్ ను వితరణ చేశారు. స్టాండ్ తోనే జీవనం సాగిస్తుండగా,అది పాడయి విరిగి పోవడంతో నడవలేని స్థితిలో ఉండగా దాసరి మధుమోహన్ రెడ్డి వారి సభ్యులు గమనించి అతనికి తెలియజేశారు. వెంటనే స్పందించిన దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధు బాబు అతనికి నడిచేందుకు వీలుగా నూతన స్టాండ్ ను పంపించి అందజేశారు. ఈ విధంగా దివ్యాంగుడికి చేయూతగా ఉండటం చూసిన పలువురు అతనిని అభినందించారు.

## బుగ్గ వాగు కాలువను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పుల్లూరు బుగ్గ వాగు ఆనకట్టు నుండి వచ్చే కుడి ఎడమ పంట కాలువ పుల్లూరు, పొన్నెకల్లు, బర్లగూడెం నెమలిపురి గోవింద్రాల బండిపాడు చెందిన రైతల పొలాలకు సాగునీరు అందించే ఈ కాల్వ ఐదు కిలోమీటర్ల వరకు ఉన్నది ఈ మధ్యకాలంలో వచ్చిన అధిక తుఫానుల వల్ల వచ్చిన వరద కు ఈ కాల్వ చాలా వరకు పెద్ద పెద్ద గండ్లు పడటం జరిగింది, ఈ విషయమై మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి గౌరవ ఎమ్మెల్యే కనకయ్య గారి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గారు ఇరిగేషన్ ఉన్నతాధికారుల తో మాట్లాడడం జరిగింది దీనిలో భాగంగా ఈరోజు హైదరాబాదు నుండి ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ విభాగానికి చెందిన సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ పి సత్యనారాయణ గారు వచ్చి రెండు కిలోమీటర్ల దూరం ప్రత్యేకంగా నడిచి గండ్లు పడిన ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది తక్షణమే ఈ కాల్వకు ఐదు కిలోమీటర్ల మేర సిల్టు తొలగించి, సీసీ గైడ్ వాల్స్ నిర్మాణం కొరకు ఎస్టిమేషన్స్ చేయించి శాంక్షన్ ఇప్పిస్తామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఆయకట్టురైతులు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారికి, మరియు ఇరిగేషన్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, వారి వెంట ఇరిగేషన్ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ చార్యులు, డివిజనల్ ఇంజనీర్ శంకర్ ,ఏ ఈ ఈ రమేష్ పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ నియామకం పట్ల హర్షం



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

– వైరా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ ను నియమించడం పట్ల రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కట్ల సంతోష్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మీనాక్షి నటరాజన్ కు తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిని మాజీ పార్లమెంట్ సభ్యురాలుగా, అఖిలభారత యన్ యస్ యు ఐ అధ్యక్షురాలిగా, మధ్యప్రదేశ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలుగా క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ నాయకురాలుగా ఎదిగారని, తెలంగాణ రాష్ట్రంలో అటు పార్టీనీ,ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తూ ముందుకు నడుపుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మీనాక్షి నటరాజన్ నో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా నియమించినందుకు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కర్గే గారికి, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియపరిచారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

### – పాల్గొన్న డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థానిక మెట్ట ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో శనివారం నాడు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గోని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినరు .ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,మాజీ కౌన్సిలర్స్ నాగుల్ మీరా, దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి, కమల్ పాషా, మానుకోట ప్రసాద్,నరేంద్ర రెడ్డి, వినుకొండ కృష్ణ, టోపీ శ్రీను, భాస్కర్, పొట్లపల్లి వెంకటేశ్వర రావు మరియు సంత్ శ్రీ సేవాలాల్ బంజారా సంఘం మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం 'సంత్ సేవాలాల్ మహారాజ్'

## -తహశీల్దార్ పున్నం చందర్, ఎంపీడీఓ రమాదేవి





**బోనకల్, సూర్య మేజర్ న్యూస్)::**

బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రమాదేవిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక వద్ద తహశీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది, గిరిజన సంఘ నాయకులు, పలు పార్టీలకు చెందిన నాయకులు సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల్లో సామాజిక ,సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆ మహనీయుడు చూపిన ఆదర్శ మార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనమందరం కృషి చేయాలన్నారు. సేవాలాల్ మహారాజ్ వీరుడుగా సంఘసంస్కర్తగా దార్శనికుడిగా, వైతాళికుడిగా, ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయాడన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి వారిని ఘనంగా గౌరవించుకున్నామని గుర్తు చేశారు. నాయకులు మాట్లాడుతూ బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామాల పుల్లయ్య, గిరిజన సంఘం నాయకులు గుగులోతు పంతు నాయక్, వివిధ పార్టీలకు చెందిన గిరిజన నాయకులు బిపి నాయక్, బానోత్ కొండా, గుగులోతు శ్రీనివాసరావు, గుగు లోతు నాగేశ్వరావు, గుగులోతు రూప్లా నాయక్, ఉపాధ్యాయుడు గుగులోతు రామకృష్ణ, శ్రీను, హుస్సేన్, భూక్య సైదులు (గూర?), భూక్య కృష్ణ, వేణు, భూక్య రమేష్ నాయక్, జర్పుల శివకృష్ణ, గోపి నాయక్, సేవాలాల్ యూత్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబంజరులో ఉచిత పశు వైద్య శిబిరం



**కల్లూరుపిబ్15(సూర్య న్యూస్ ):**

మండల పరిధి ఎర్ర బంజర గ్రామంలో పశుసంవర్ధక శాఖ,పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన గోపాలమిత్ర ఉచిత పశు వైద్య శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డా. కె. మమత ప్రారంభించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి 38 పశువులకు చికిత్స, 42 దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. మమత మాట్లాడుతూ చలి ఎక్కువ గా ఉండటం వలన గేదెలు పొద్దాకల చిరు మూత్రం పోయడం, అరవటం బెదురుగా చూడటం, చేస్తుంటాయని పాడి గేదెలలో పాల దిగుబడి కొంచెం తగ్గడం జరుగుతుందని, ఎక్కువగా పశువులు ఎదకు వచ్చినప్పుడు అరవడం, బెదురుగా చూడడం, చిరు మూత్రం పోయడం, పలుచని తీగలు వేయడం గుర్తించి సమీప పశువైద్యశాలలో గాని గోపాల మిత్రులచే గాని కుత్రిమగర్భధారణ చేయిం చాలని తద్వారా మేలుజాతి పశు సంతతిని పొందవచ్చునని రైతులకు సూచించారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ ఎక్కువగా ఉన్నందున చికెన్, చాపలు తినేవారు రోజు ఉడికించే దానికంటే ఎక్కువగా ఉడికించి తినాలని సూచించారు.ఈ కార్యక్రమంలోని అత్తునూరి సత్యనారాయణ రెడ్డి, గోపాలమిత్ర సూపర్వైజర్ తుమ్మల వెంకటేశ్వర్లు, గోపాలమి త్రులు బొడ్డు వెంకటేశ్వర్లు, ఖమ్మం పాటి అప్పారావు, కృష్ణ ప్రసాద్ ,పి వెంకటేశ్వర్లు, రవికుమార్, శివకృష్ణ, రమేష్ హనుమంతరావు రైతులు తరితరులు పాల్గొన్నారు.

# పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపండి హెచ్.ఎం సమద్

## -10వ తరగతిపిల్లల, తల్లిదండ్రులతో సమావేశం






**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలోని కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అత్యధిక మార్కులతో పాస్ అవ్వాలని ఉద్దేశంతోనే 10వ తరగతి చదివే 47 మందివిద్యార్థులకు,వారి తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి పిల్లలతో సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సయ్యద్ సమద్ మాట్లాడుతూ ఇటీవల విద్యార్థులకు స్పెషల్ టెస్ట్ నిర్వహించామని ,దానిలో గ్రేడ్ వైస్ గా విభజించామని, రానున్న రోజుల్లో 10వ తరగతి పరీక్షల నిమిత్తం తల్లిదండ్రులు శ్రద్ధ వహించి, పిల్లలను తెల్లవారు జామున 5గంటలకి లేపటం,రాత్రి 10:30 వరకు చదివించే బాధ్యత తీసుకోవాలని, వారి చదివేటప్పుడు కూడా ఏమి చదువుతున్నారు పక్కన కూర్చొని గమనించాలని తెలియజేశారు. వారికి ఆరోగ్యాన్ని కాపాడాలని, పౌష్టికాహారం అందించాలని తల్లిదండ్రులతో మాట్లాడినారు. పాఠశాలలో నిర్వహించే ఎగ్స్ట్రా క్లాసులకు మిస్ అవకుండా చూడాలని, ఆదివారం పెట్టే స్పెషల్ క్లాసులకు, డైలీ తీసుకునే ప్రత్యేక శ్రద్ధ,మిస్ కాకుండా చూడాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. పబ్లిక్ పరీక్షల వరకు తల్లిదండ్రులు బాధ్యతలు తీసుకుంటే పిల్లలు చక్కగా చదివి మంచి మార్కులతో పాస్ అవుతారని ఆయన తెలిపారు. ఈ విధంగా పిల్లలు తల్లిదండ్రులతో కలిపి సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు తల్లిదండ్రులకు తెలిసే విధంగా ఏర్పాటు చేయటం అభినందనీయమని తల్లిదండ్రులు ప్రశంసలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పేదలకు వరం

## -తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపడుచుల వివాహాల కోసం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు పేదలకు వరమని తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. శనివారం స్థానిక మండల తహశీల్ కార్యాలయంలో 34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను తహశీల్దార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకూడదని ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో గిర్దావర్ లు గుగులోతు లక్ష్మణ్, రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ కోటేశ్వరి, రికార్డు అసిస్టెంట్ మల్సూర్, ఆఫీస్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టి యూ సి ఐ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 15 :**

పట్టణంలో హమాలి సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ నాయకులు జై మాల్యాద్రి కె పుల్లారావు బి సత్యం మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి శీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్టి యూ సి ఐ (అనుబంధం) రాష్ట్ర 4 వ మహాసభ 21-2-2025 న శుక్రవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతాయని ఈ సభకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో కే గోపి,జి కృష్ణ,కే అశోక్,ఈ వెంకటి,టి రాంబాబు,ఆర్ వెంకయ్య,శ్రీను, ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ సంచులపై కొరడా





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగర పాలక సంస్థ అధికారులు ఒక్కసారి ఉపయోగ నుంచే పాలిథిన్ కవర్ల అమ్మకాలపై కొరడా ఝులిపిస్తున్నారు. శనివారం గట్టయ్య సెంటర్లో కమర్షియల్ షాప్స్, హెూటల్స్, కిరాణం జనరల్ స్టోర్స్, టీ, పాన్ షాప్ వాళ్ల దగ్గర మొత్తం కలిపి 34 కేజీల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని మున్సిపల్ అధికారులు పట్టుకొని సీజ్ చేసి, 14000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

# ఇల్లందులో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజన ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను కోటి లింగాల క్రాస్ రోడ్ సేవాలాల్ మహారాజ్ ఆలయం లో శనివారం భూక్యా కోటేశ్వరరావు ఆలయ చైర్మన్ గఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాలను ఐక్యం చేయడం కోసం ప్రతి తండాను వారి అభివృద్ధి కోసం వారు స్వతహాగా స్వయంకృషితో ఎదగాలని సద్భావం అనే నినాదంతో ఆనాటి కాలంలో ఎంతో కృషి చేశారని, బ్రిటిష్ కాలం లో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన వారు సేవాలాల్ మహారాజ్ అని పేర్కొన్నారు. నేడు ప్రభుత్వం అధికారికంగా సంతోష్ సేవాలాల్ జన్మదిన వేడుకలను ప్రభుత్వం అధికారికంగా చేయడం ఆనందంగా ఉందన్నారు. సేవలల్ మహారాజ్ జయంతి నీ రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు యల్. సునేష్, కృష్ణ, రవి నాయక్, తులసి రామ్, నరహరి, టీఎస్ఎన్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, విజయ్, బాప్సింగ్ కమల బాయ్, తరబాయ్, సరోజ, సుజాత, బాయ్, లాల్సింగ్ , కోటియా, జై శ్రీను, దానిసింగ్, బి రాములు, రాంజీ, తులసి రామ్, లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంతు సేవాలాల్ జన్మదిన వేడుకల్లో తుమ్మల











**సూర్య ప్రతినిధి ఖమ్మం**

. రఘునాథపాలెం మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకల్లో శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాలకు హిందూ ధర్మం బోధించిన సంత్ సేవాలాల్ సంఘ సంస్కర్త మార్గదర్శిగా నిలిచారు. జంతు బలులు మూఢ నమ్మకాలకు వ్యతిరే కంగా గిరిజనులలను చైతన్య పరిచారు.

జగధాంబ దేవి ఆశీస్సులు పొంది గిరిజన దేవుడు అయ్యారు. సంత్ సేవాలాల్ ఆశయాలు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అమలు చేస్తాం రఘునాథపాలెం మండలం గిరిజనులు ఉద్యాన పంటల సాగుకు చిరునామా గా మారాలి అని ఆయన ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు స్వాగతం పలికిన మాటేటి కిరణ్

**ఖమ్మం సూర్య న్యూస్..**

ఖమ్మం నియోజవర్గ కేంద్రంలో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్వహించిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నందుకు వీచేసిన కల్వకుంట్ల కవిత ని మున్నూరు కాపు యువజన నాయకుడు మాటేటి కిరణ్ పూల పుష్పని అందజేసి సాదరంగా స్వాగతం పలికారు .



# సమాజ అభివృద్ధిలో కీలకంగా ఉండాలి... పువ్వాడ



**ఖమ్మం (సూర్య బ్యూరో):** సమాజాభివృద్ధిలో కమ్మ మహాజన సంఘం కీలకంగా ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ సభ్యులు ఆయనను శనివారం కలిశారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కమ్మ సంఘం సభ్యులు కీలకంగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఐక్యంగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా నూతనంగా ఏర్పడిన కమిటీ పనిచేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి ప్రసాద్, పోతినేని భూమేశ్వర్ రావు, తుమ్మలపల్లి నాగేశ్వరావు, కో అప్షన్ సభ్యులు తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవి కుమార్, నాయకులు వల్లభనేని రామారావు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, జశ్వంత్, చీకటి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రదర్శన..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** . మండల, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ ఎన్నికల సన్నాహాకల్లో భాగంగా శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి మండలంలోని పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 10 పంచాయతీలలో 6 ఎంపిటిసి స్థానాలు, 1 జిల్లా ప్రాదేశిక ఉన్నాయన్నారు. మండల వ్యాప్తంగా 31 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ యుడిసి శ్రీనివాస్ ఉన్నారు.

# వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలో రోడ్ల పక్కన వ్యాపారం చేసుకుంటున్న కొందరు వీధి వ్యాపారులకు ఎండ నుండి రక్షణ పొందటానికి జిల్లా సంక్షేమ అధికారి లెనినా స్వర్ణలత ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం జరిగింది. తమ బాధలను గుర్తించి గొడవలను పంపిణీ చేసిన అధికారులకు విధి వ్యాపారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న హైదరాబాదులో సిపిఐ (ఎం–ఎల్)న్యూడెమోక్రసీ నిర్వహించే ప్రదర్శన, బహిరంగసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి. రాసుద్దిన్ పిలుపునిచ్చారు. శనివారం ఇల్లెందులో కొత్త బస్టాండ్ సెంటర్లో ఐ ఎఫ్ టి యు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ప్రచార సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, జీవన భృతిని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పక్కా గృహాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన 420 వాగ్ధానాలను, ఆరు గ్యారంటీలను, ఏ డవ గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# కులగణన సర్వేలో పేరు నమోదు చేసుకోండి..

**– ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి.**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కులగణన ఇంటింటి సర్వేలో మిగిలిపోయిన కుటుంబాలు పేరు నమోదు చేయించుకోవాలని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో జరిగిన కుల గణన ఇంటింటి సర్వే పేరు నమోదు చేయించుకొని వారికి ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందన్నారు. 3 రకాల మార్గంలో ఈనెల 16 నుండి 28 వరకు సర్వే చేయించుకోవచ్చని తెలిపారు. 1– టోల్ ఫ్రీ నెంబర్ 040–211111112 ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న ప్రజాపాలన సేవా కేంద్రం, 3– వ్యక్తిగతంగా దరఖాస్తు నింపి మండల ప్రజా పాలన సేవా కేంద్రాల అందజేయాలన్నారు. సేవా కేంద్రాల వద్ద అధికారులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజల రవాణా పరమైన సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి

## -రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి
## -ఎన్నికైన గజ్జల వెంకన్నకు శుభాకాంక్షలు
## - ఆర్టిఏ (నాన్ ఆఫీసియల్) సభ్యుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్





**ఫిబ్రవరి 15 ఖమ్మం**

నగరం నూతనంగా నియమితులైన ఆర్టిఏ (నాన్ ఆఫీసియల్) సభ్యులు గజ్జల వెంకన్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకైమైన ఆర్టిఏ సభ్యులు మోటారు వాహనాల చట్టం రిజిస్టరేషన్ పన్ను వసూలు లైసెన్స్ ఫిట్నెస్ తనిఖీలు రోడ్ సేఫ్టీ పొల్యూషన్ కంట్రోల్ మీ సేవా యాప్ (టి యాప్ ) ఆర్టీఏ ఎం వాలెట్ నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ వెహికిల్ స్క్రాప్ పాలసీ టీఎస్ నుండి టీజీ గా మార్పు ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ వాహనాల ట్రాకింగ్ పరికరాలు ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ తెలంగాణ ఏర్పడిన తరువాత రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణాశాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషకం సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జెటిసిలు శివ లింగయ్య, చంద్రశేఖర్ గౌడ్, ఆర్టిఏ మెంబెర్స్ పాల్గొన్నారు.

# గోళ్ల స్వర్ణలత సేవలు మరవలేనివి

## మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కాంగ్రెస్ నాయకురాలు గోళ్ల స్వర్ణలత చేసిన సామాజిక సేవ కార్యక్రమాలు మరవలేనివి అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు.మండలం లోని బైరవునిపల్లి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోళ్ల శ్రీనివాసరావు సతీమణి స్వర్ణలత దశ,దిన కార్యక్రమం శనివారం జరిగింది.ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గోళ్ల స్వర్ణలత సామాజిక సేవలతో పాటు, కాంగ్రెస్ అభ్యున్నతి కోసం పాటుపడ్డారని అన్నారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు గండు సైదులు, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు,మస్తాన్, సూరేపల్లి రామారావు, యడవల్లి నాగరాజు,గోపి ఉపేందర్,పెద్దపాక ముత్తయ్య,పతానపు నాగయ్య,బోయిన. రేణుకరావు, రోశయ్య, కాలంగి నాగేశ్వరరావు డేగల వేణు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ చూపిన మార్గం అనుసరణీయం

## -టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు.టీ.గోవిందరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం అనుసరణీయం అని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు తేజావత్ గోవిందరావు సూచించారు. మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ జయంతి మహోత్సవం సందర్భంగా శనివారం కార్యక్రమం. నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యావత్ భారత్ దేశం అంతా చిన్నాభిన్నంగా ఉన్నా బంజారా సమాజాన్ని ఏకం చేశారని గుర్తు చేశారు. మూడ నమ్మకాల నుంచి హింసా,మద్యపానం, పొగత్రాగటం, మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన సాత్విక జీవనం కొనసాగించాలని సూచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం పెద్దలు తేజావత్ కోటేశ్వరరావు,ఇస్లావత్ బిక్షం తదితరులు పాల్గొన్నారు

# నేడు.. జిల్లాలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించమన్నారు. ఉదయం 9 గంటలకు ఖమ్మం చేరుకుంటారు. మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు, శుభకార్యాలకు హాజరవుతారు. ఈ మేరకు నగంం లోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి శనివారం ఓ ప్రకటన విడుదలైంది.

# ఘనంగా సంత్ సేవాలాల్ 286వ జయంతి



**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ మండలంలోని ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోగల పెద్దతండలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి గ్రామాల్లోని పలువురు బంజారా పెద్దలు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే బెల్లం, బియ్యం, పప్పు, నెయ్యి ని ఉపయోగించి తయారుచేసిన పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ , బంజారా నాయకులు బానోతు రాంకోటి, ఫారెస్ట్ రామ్మూర్తి, గడ్డా నాయక్, బానోత్ కిషోర్ , బానోతు రాంచంద్రనాయక్ , మూడ్ నారాయణ, బోడ వీరన్న, బానోతు జగన్ ,పాల్తియా శ్రీను, బానోతు వెంకన్న ,సత్యనారాయణ , దేప్లా తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితను గజమాలతో ఘనంగా సత్కరించిన జిల్లా యూత్ నాయకుడు బలుసు మురళీకృష్ణ





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు వచ్చిన కవితక్కను ఖమ్మం జిల్లా యూత్ నాయకుడు బలుసు మురళి కృష్ణ గజమాలతో ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు .ఈ కార్యక్రమంలో భాగంగా బలుసు మురళీకృష్ణ మాట్లాడుతూ, డాటర్ ఆఫ్ ఫైటర్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని కలవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు అలాగే ఈ పర్యటనతో ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్ పార్టీకి పునర్ వైభవం వచ్చిందని అన్నారు దానికి నిదర్శనం పార్టీ ఆఫీస్ మళ్లీ జనాలతో సంబరాలు అంబరానంటడం అని పేర్కొన్నారు. అలాగే ఈ పర్యటన లోకల్ బాడీ ఎలక్షన్స్ పై కూడా ప్రభావం చూపిస్తుంది అని అన్నారు.

ఖమ్మం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని కలిసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



## రక్తాన్ని ఏర్పాటు చేసి ప్రాణాలు కాపాడిన మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్.. పైడి సాయి


పైడి సాయి కుమార్

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** గుండెపోటు వచ్చి ఆసుపత్రిలో ప్రాణ అపాయ స్థితిలో ఉన్న మహిళకు రక్తాన్ని ఏర్పాటు చేసి ప్రాణాన్ని కాపాడిన రాష్ట్ర వ్యవసాయ, చేనేత, అనుబంధాల శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ సేవలను, మానవత్వాన్ని, పలువురు అభినందిస్తున్నారు. మండల పరిధిలోని అంకంపాలెం గ్రామానికి చెందిన కోరం బుచ్చమ్మ అనే మహిళకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న మహిళలకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో దిక్కుతోచని పరిస్థితులలో కుటుంబ సభ్యులు ఉండటంతో విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరుడు పైడి వెంకటేశ్వరరావు తనయుడు పైడి సాయికుమార్ యంగ్ డైనమిక్ తుమ్మల యుగంధర్ కు పరిస్థితిని తెలుపగా వెంటనే స్పందించిన యుగంధర్ అతి కొద్ది సమయంలోనే రక్తాన్ని ఏర్పాటు చేసి మహిళను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. తండ్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తగ్గ తనయుడుగా తుమ్మల అంటేనే ప్రజాసేవకు అంకితమయ్యే కుటుంబంగా తుమ్మల యుగంధర్ సేవలను పలువురు కొనియాడుతున్నారు. ఆయన తండ్రి మంత్రి తుమ్మల నాగేశ్వరావు గత 40 సంవత్సరాలుగా ప్రజాసేవకు అంకితమై ప్రజలచే కీర్తింపబడుతున్న విషయం తెలిసిందే. కాగా అదే బాటలో తనయుడు తుమ్మల యుగంధర్, ప్రజా సేవలో నిమగ్నమై ప్రజలచే అభినందనలు అందుకుంటున్నారని యువ నాయకుడు పైడి సాయి కుమార్ తెలిపారు. సమాచారం అందించిన వెంటనే రక్తాన్ని ఏర్పాటు చేసి ప్రాణపాయస్థితిలో ఉన్న మహిళను కాపాడిన తుమ్మల యుగంధర్ కు పైడి సాయి, అంకంపాలెం గ్రామ ప్రజలు , కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచలోని బంజారా భవనంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు బంజారా భవన్ కమిటీ అధ్యక్షులు బానోత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా హనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీఎస్ జెన్కో డైరెక్టర్ బాదావత్ లక్ష్మయ్య పాల్గొని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. బంజారా జాతి ఉద్ధరణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి బంజారా తండా లలో ప్రజలు సన్మార్గంలో నడుచుకోవాలని సేవా దృక్పథం కలిగి ఉండాలని సమ సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్క బంజారా కృషి చేయాలని జాతి హక్కుల కోసం అందరం కలిసి పోరాడాలని తన కాలపు పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని ఈ సందర్భంగా బంజారా ప్రజానీకానికి విజ్ఞప్తి చేసారు.హఈ కార్యక్రమంలో బంజారా భవన్ కమిటీ జనరల్ సెక్రెటరీ కొర్ర రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య చందు నాయక్, కోశాధికారి భూక్య సక్రాం, హజాయింట్ సెక్రెటరీ భూక్య హిరన్ గాంధీ ,బానోతు నాగేశ్వరరావు, జెన్కో డిఇ హభూక్య మంగీలాల్, ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ రాందాస్, ఏడీఈ పులియా హటీచర్ నాగేశ్వరరావు, టీచర్ బాలు, ఎల్ఐసి లాలు, డి సి ఓ జంకిలాల్, టీచర్ రమేష్ రాథోడ్, బోడ బన్సీలాల్, వీరన్న, నవభరత్హవీరు, రాము నాయక్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాలపై బిఆర్ఎస్ పార్టీ కపట ప్రేమ నటిస్తోంది

### నాడు బిసి లకు రిజర్వేషన్ కుదించింది బిఆర్ఎస్

### నేడు బిసి లకు అన్యాయం జరిగిందనడం హాస్యాస్పదం

### కవిత వ్యాఖ్యలు అర్ధరహితం

### తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** బీసీ కులాలపై బిఆర్ఎస్ పార్టీ కపట ప్రేమ ను నటిస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు అన్నారు. ఖమ్మంలో కల్వకుంట్ల కవిత పర్యటనలో భాగంగా బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడిన వ్యాఖ్యలను నరసింహారావు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు కల్వకుంట్ల కవిత కు బిసి లు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో బీసీ కులగణన నిర్వహించాలని,వెనకబడిన కులాలకు అండగా ఉండాలని కవిత మాట్లాడలేదో చెప్పాలన్నారు. నేడు బీసీలపై ప్రేమ ఉన్నట్లు నటిస్తు బిసి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బీసీ గణనపై అసత్య ఆరోపణలు చేయడం అర్థరహితమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, బీసీల కులగణన ను నిర్వహించి ఆయా కులాల సంక్షేమం,అభివృద్ధి కొరకు చిత్తశుద్ధితో ముందుకు పోతునారన్నారు.ఈ ప్రభుత్వం పట్ల ఎస్సీ, ఎస్టీ, బిసి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి కవిత జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలతో ఆ పార్టీ రోజురోజుకీ దిగజారి పోతుందని వేల్పుల అన్నారు.నాడు బీసీలకు రిజర్వేషన్లు తగ్గించి.. నేడు బీసీలపై కపట ప్రేమను వలకబోయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.బిఆర్ఎస్ పార్టీకి,కెసిఆర్ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా ఒక బీసీ,ని నియమించి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఒక ఎస్టీని, పార్టీ శాసనసభ పక్ష నాయకుడిగా ఒక ఎస్సీ ని నియమించి బీసీలపై ఉన్న ప్రేమను నిరూపించుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల గురించి మాట్లాడె ముందు మనమేం చేసామో ఆలోచిస్తే బాగుంటుందని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి ముఖ్యమంత్రి దళితున్ని చేస్తానని దళితుల్ని మోసగించింది కెసిఆర్ కుటుంబమని కవిత గుర్తిస్తే బాగుంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికే ఆదర్శంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి అధ్యక్షులు ఒక ఎస్సీ దళితుడు కార్గే ని నియమించిందని,తెలంగాణ రాష్ట్రానికి టీపీసీసీ అధ్యక్షులు ఒక బీసీ మహేష్ కుమార్ గౌడ్ ను,కాంగ్రెస్ అధికారం రాక ముందు టిసిఎల్పి లీడర్ గా ఒక ఎస్సీ దళితుడైన బట్టి విక్రమార్క నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, సోనియా గాంధీ దన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పక్షపాత పార్టీ కాంగ్రెస్ అని, అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని చీదరించుకుంటున్నారని, రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు దోచుకున్న కుటుంబంగా కెసిఆర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు చూస్తున్నారని వేల్పుల నరసింహారావు అన్నారు.

## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవలల్ మహారాజ్ జయంతిని గుండాల మండల కేంద్రంలో శనివారం గుండాల తండా బంజారా సోదరులు ఘనంగా నిర్వహించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా తండా వాసులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీను ప్రారంభించి గుండాల తండా, పోలీస్ స్టేషన్ కొత్త గుంపు మీదుగా గుండాల మెయిన్ రోడ్డు కు చేరుకొని సెంటర్ లో బంజారా ఆట,పాటలతో ప్రజల్ని ఉత్సాహపరిచారు. సంత్ సేవాలాల్ మహారాజును గిరిజనులు వారి ఆరాధ్య దైవంగా పూజిస్తారని వారు ఈ సందర్భంగా అన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఉంటే పంటలు బాగా పండుతాయని, ఆయురారోగ్యాలతో జీవిస్తామని వారి విశ్వాసం. బంజారా ఆరాధ్య దైవమైన శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వించదగ్గ విషయమని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల తండా గ్రామ పెద్దలు ధారావత్ వాగ్య,ధరావత్ మోహన్ ,వాంకుడోత్ రమేష్ ,జాటోత్ హీరు, జాటోత్ రవి, జాటోత్ వీరన్న ,భానోత్ కిషోర్, నునావత్ శంకర్, నునావత్ రవి, బానోతు నవీన్, గుగులోతు వీరన్న, జాటోత్ అనిల్, నువ్వు నాతో మంగీలాల్, నునావత్ పవన్, బానోతులాలు, జాటోత్ దేవా, జాటోత్ గణేష్, బానోతు మంగీలాల్, నునావత్ అర్జున్ ,భూక్యాగోపాల్ , జటోత్ తవురియా, జాటొ త్ జోగు, భను, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** జిల్లా పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయ, ఎమ్మెల్సీ కవితను అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ బాధ్యులు మెచ్చా నాగేశ్వరరావు శనివారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న పలు రాజకీయ అంశాలను కవిత దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే స్థానిక మరియు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో బి ఆర్ ఎస్ విజయకేతనం ఖాయమని మాజీ ఎమ్మెల్యే మెచ్చా కవితకు తెలిపారు. ఈ క్రమంలోనే రానున్న ఎన్నికలలో బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ కవితను కలిసిన వారిలో బి ఆర్ ఎస్ నాయకులు కూడా ఉన్నారు.

# నేటి నుండి కుల గణనకు అవకాశం

### సద్వినియోగం చేసుకోండి

### మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి



**కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు గతంలో కుల గణనలో పేరులు నమోదు చేసుకొని వారికీ ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి 28 వరకు ప్రభుత్వము గతములో నిర్వహించిన సామాజిక–ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే లో నమోదు కాని కుటుంబాలకు సర్వ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 3 విధాలుగా నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం మరొకసారి అవకాశం కల్పించారని తెలిపారు. దీనిలో భాగంగా ప్రజలు, కుటుంబ పెద్ద ఎవరైనా టోల్ ఫ్రీ నెంబర్ 040–21111111 ద్వారా ఉ.9.00 గం. ల నుండి సా.05.00 గం.ల లోపు కాల్ చేసి నమోదు చేసుకొనుటకు అవకాశం కలదన్నారు. అట్టి వారి రిక్వెస్ట్ ను వారి నివాస ఏరియా వెరిఫైయింగ్ ఆఫీసర్ ఫార్వర్డ్ చేయబడుతుందన్నారు.మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన సేవా కేంద్రాల వద్దకు వెళ్లి కూడా నమోదు చేసుకోడానికి అవకాశం కల్పించారని తెలిపారు.అదేవిధంగా పౌరులు, ప్రజలు తెలిపిన వెబ్ సైట్ నుండి సర్వే ఫారమును డౌన్లోడ్ చేసుకొని,ఆ ఫారమును నింపి మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద సమర్పించి నమోదు చేసుకోడానికి అవకాశం కల్పించారని తెలిపారు. కావున పట్టణం లోని ప్రజలందరు పై అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే కోరం





**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలంలోని పోచారం పంచాయతీ పొందిరి మంగ్యా తండాలో శనివారం శ్రీ సంతు సేవాలాల్ జయంతిని బంజారా భక్తుల ఆధ్వర్యంలోఘనంగా జరుపుకున్నారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని భోగి బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సంతు సేవాలాల్ బంజారాల సంఘసంస్కర్తగా ఆధ్యాత్మిక గురువుగా, ఆధ్యాత్మిక గురువుగా ప్రకృతి ప్రేమికుడిగా బంజారాల సంస్కృతి ఆరాధ్య దైవంగా కొని యాడ బడినాడని ఎమ్మెల్యే అన్నారు. బ్రిటిష్ కాలంలో ఎదురు తిరగబడి బంజారాల అభివృద్ధికి సంక్షేమానికి కృషిచేసిన గొప్ప ధీరుడు సంతు సేవాలాల్ అని పేర్కొన్నారు దేశవ్యాప్తంగా ఉన్న లంబాడా బంజారాల రక్షణ కొరకు స్ఫూర్తిప్రదతగా నాటి కాలంలో వారు చేసిన కృషి వలన బంజారాలకు ఆరాధ్య దైవంగా నేటికీ బంజారాలు ప్రతి సంవత్సరం ఆయన పుట్టిన రోజును జయంతి వేడుకగా దేశమంతా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఎక్స్ ఎంపీపీ, మండల రాము, తాటి బిక్షం, భూక్య శ్రీను ఇస్లావత్ సతీష్, గూగలోత్ నాగార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకై చలో ఢిల్లీ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** లౌకిక ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకై ఈనెల 28వ తేదీన ఢిల్లీలో జరిగే చలో ఢిల్లీ సదస్సు కు సంబంధించి ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించినట్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య నాయని రాజు పేర్కొన్నారు. శనివారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, నాయిని రాజు మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ ఫాసిజం ప్రమాదకరంగా ముంచుకొస్తున్న ఈ సమయంలో శ్రమ జీవుల ఐక్యతతో హిందుత్వ శక్తులను ఓడించి లౌకిక ప్రజాస్వామ్యం నిలబెట్టేందుకు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. దేశంలో అందరూ సుఖపడాలని సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూ ఈ పదేళ్ల కాలంలో మోడీ తియ్యని నినాదం ఇస్తూ దేశ ప్రజల గొంతు నొక్కుతున్నారని వాస్తవానికి మోడీ ఇచ్చే నినాదంలో కార్పొరేట్ కా సాత్ కార్పొరేట్ కా వికాస్ అని రుజువు అయిందని వారు అన్నారు. ఎందుకంటే మోడీ ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ ముందు విడుదల చేసిన ఆర్థిక సర్వే పత్రం పరిశీలిస్తే కంపెనీల లాభాలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయని గత సంవత్సరంలో కార్పొరేట్ లాభాలు 22 శాతం పెరిగిందంటే మోడీ పాలన యొక్క ఆర్థిక అభివృద్ధి నమూనా బిలియన్లకు అతి సంపన్నులకు మాత్రమే ఉపయోగపడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పాలన అభివృద్ధి వ్యవసాయ కూలీలు,భూమిలేని పేద రైతులు,చిన్న సన్నకారు రైతులకు,అంగన్వాడీ, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు,పేద,దిగువ, మధ్యతరగతి వర్గాలకు ఏమాత్రం ఉపయోగపడడం లేదని వారు ఎద్దేవ చేశారు. మనదేశంలో అన్నదాతకు కనీస మద్దతు ధర ఇవ్వడానికి మోడీ పాలన మొండిగా నిరాకరిస్తూ నిస్సిగ్గుగా రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నితీష్ కుమార్ ప్రభుత్వానికి సిగ్గు లేకుండా గరిష్ట ఆర్థిక మద్దతును కల్పిస్తూ బీహార్ కు బడ్జెట్లో చాలా ఉదారంగా అధిక బడ్జెట్ ను కేటాయించారని వారు తెలిపారు. ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ పరివార శక్తులకు ప్రతినిధిగా ఉన్న మోడీ ప్రభుత్వం లౌకికవాదంపై దాడులు కొనసాగిస్తూ మాత ధృవీకరణ అన్ని విధాలుగా ప్రోత్సహించడం చేస్తున్నారని ఇది భారతదేశ అస్తిత్వానికి ప్రమాదకరమని దీనికి వ్యతిరేకంగా భారతదేశ ప్రజలు సమిష్టిగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. మోడీ నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై ఫిబ్రవరి 28న ఢిల్లీలో సదస్సు నిర్వహిస్తున్నామని దీనిని ప్రజలు ప్రజాస్వామికవాదులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు అజ్మీర బిచ్చ, పూణెం కుమార్, బుర్ర వెంకన్న ,సావిత్రి, బుర్ర రాఘవులు, పాయం వెంకన్న, శ్రీరాం కోటయ్య, వాంకుడోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్– బిజెపి ఫాసిస్టు

## కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 28న ఢిల్లీలో సదస్సు జయప్రదం చేయండి

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ ,గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, ఆ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం వాంకుడోత్ అజయ్ లు పాల్గొని మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించిందని, సబ్ కా సాత్,సబ్ కా వికాస్ పేరుతో అధికారాన్ని చేపట్టిన బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కా సాత్, కార్పొరేట్ కా వికాస్ ల ఆచరణలో పని చేస్తుందని విమర్శించారు. మోడీ పాలన యొక్క ఆర్థిక అభివృద్ధి నమూనా బిలియనర్లను, అతి సంపన్నుల వికాసం కు మాత్రమే ఉపయోగపడుతుంది, కానీ వ్యవస్థీకృత, అసంఘటిత రంగాల్లో శ్రమించే కోట్లాను కోట్ల కార్మికుల కోసం కాదని, వ్యవసాయ కూలీలు ,భూమిలేని పేద రైతులు ,చిన్న సన్నకారు రైతులకు కాదని ,ఆశ , అంగన్ వాడి ,మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కాదని పేద, దిగువ మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు అత్యధిక సంఖ్యలో ఉండే ఎస్టీ, ఎస్సీ, బీసీ వర్గాలకు కాదని రుజువయిందని అన్నారు. శ్రామిక వర్గా ఐక్యత ,కార్మిక వర్గం, రైతుల ఐక్యత సామాజికంగా అణగారిన, దోపిడికి గురవుతున్న ప్రజల ఐక్యత మొత్తం శ్రమజీవుల ఐక్యత మాత్రమే ఈ విపత్తు ను తిప్పి కొట్టగలదని ,శ్రామిక వర్గ పార్టీగా ప్రజల ఐక్యత కోసం కృషి చేయడం మన బాధ్యత అని అదే సమయంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమైక్యవాదాన్ని కాపాడే అందుకు మనలాగే సెక్యులరిజం, ప్రజాస్వామ్యం,ఫెడరలిజాన్ని రక్షించుకోవాలని కోరుకునే అన్ని శక్తులతో మనం ఏకం కావాలని వారు సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ నెల 28న ఢిల్లీలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులు బొర్రావెంకన్న ,ఈసం చంద్రన్న ,ఈసం సమ్మయ్య ,యనగంటి గణేష్, ఈ సం కృష్ణ, సనప కుమార్, కోడూరి జగన్, ఈసం సింగన్న, పూకే శ్రావణ్, మోకాళ్ళ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు శేషగిరిరావు వర్ధంతికి ఘన నివాళులు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఇల్లందు బ్రాంచి ఆద్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ వ్యవస్థాపకుడు అమరజీవి దేవూరి శేషగిరిరావు77 వ వర్ధంతి యునీయన్ కార్యాలయం విఠల్ రావు భవన్ నందు ఘనంగా నిర్వహించారు. తొలుత శేషగిరిరావు చిత్రపటానికి వర్కర్స్ యునీయన్ కేంద్ర కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్యలు,బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి గని కార్మికోద్యమ నేత దేవూరి శేషగిరిరావు కార్మికోద్యమ చరిత్రలో చిరస్మరనీయుడుఅని సింగరేణి వీరకిషోరం శేషగిరిరావు నెల్లూరు జిల్లాలో పాపిరెడ్డి పాలెం గ్రామంలో 24-09-1918 లొ దేవూరి చెంగయ్య పంతులు, వేంకటలక్ష్మంబ దంపతులకు ఆరవొ సంతానంగా జన్మించారని తెలిపారు. శేషగిరిరావు చిన్న తనం నుంచి విప్లవ భావాలు పునికిపుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు గా పనిచెసారని, శేషగిరిరావు నెల్లూరు వెంకటగిరి రాజా కాలేజీలో బిఎ తొ పాటు మరొ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారని 1939 లొ శేషగిరిరావు కొత్తగూడెం చేరుకొని బాబుక్యాంపులొ వారి అన్న సుబ్రమణ్యం ఇంట్లో వుండి సింగరేణి కాలరీస్ ప్రధాన కార్యాలయంలో ఫేమాస్టర్ వారి డిపార్ట్మెంట్లో అకౌంటెంట్ గా పనిలొ చేరారని తెలిపారు.సింగరేణి లొ విధులు నిర్వహిస్తు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి పరిష్కరిస్తూ తెల్లదొరల దౌర్జన్యం ఒకవైపు నైజం మూకల సైర్వవిహారం కాంట్రాక్టర్ల దోపిడీ మరోవైపు వారి మద్య నలిగిపోతున్న కార్మికుల ను ఒకటి చేసి కార్మిక వర్గం దోపిడీకి, పీడనకు గురిఅవుతు చాలిచాలని వేతనాలతొ రక్షణ అణువంతులేని భయంకరమైన ప్రదేశాలలొ పనిచేస్తున్న కార్మిక వర్గానికి అండగా 1-5-1942లొ ఎఐటియుసికి అనుబంధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ను హేమచెంద్రాపురం అడవుల్లో నిర్బందాల నడుమ యునీయన్ ను స్థాపించిన మహనీయులు శేషగిరిరావు అని కొనియాడారు. భూగర్భ గనుల్లో పనిచేసే మహీళా కార్మికులను ఉపరితలంలొ విధులు కల్పించే వరకు వారి అండగా పొరాటాలు సాగించి సఫలీకృతం అయినారని తెలిపారు.నిజాం నిరంకుశ పాలనలో ఖాసీం రజ్వీ ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటంను గెరిల్లా పొరుకు నాయకత్వం వహించిన దీశాలి అని,మగ్ధూంమొహీనుద్దిన్, సర్వదేపల్ల రామా నాదం, నలమల గిరిప్రసాద్, రాజ్ బహదూర్ గౌర్ ,మనుబొతుల కొమరయ్య లాంటి వరితొ సాయుధ పోరాటం కొనసాగించిన గెరిల్లా పొరాట యోధుడు అని కొనియాడారు. భద్రాచలం ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ విస్తరణ కొసం చెదలగుట్ట అడివిలొ రహస్య సమావేశం నిర్వహిస్తున్న సందర్భంలొ ఒక ఉద్యమ ద్రోహి ఇచ్చిన సమాచారంతొ నైజం నిరంకుశ మూకలు శేషగిరిరావు ని రంగయ్య, పాపయ్యలను చుట్టూ ముట్టి 15-02-1948 నాడు శేషగిరిరావు హతమార్చార ని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పొరాటాలు నిర్మించి కార్మిక వర్గానికి అండగా నిలబడినాడె మనం వారికిచ్చే ఘనమైన నివాళులు అని వారు అన్నారు. ఈ వర్థంతి కార్యక్రమంలోబ్రాంచ్ ఉపాద్యక్షులు దాసరి రాజారాం,బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, సంజీవ చారి,నూనె శ్రీనివాస్, భూషనం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, , బొల్లి కొమరయ్య, ఇబ్రహీం, బజారు ఆంజనేయులు, నెల్లి కొమరయ్య, కొత్త రాజయ్య, పోశచయ్య, బొప్పిశెట్టి సత్యనారాయణ, భాస్కర్, కలవల రాజారామ్, సుబ్బరాజు, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీయైన బయ్యారం ఉక్కు పరిశ్రమను నిర్మించాలి : ఇల్లందు అఖిలపక్షం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** విభజన హామి లో భాగమైన ఉక్కు కర్మాగారం వెంటనే నిర్మిస్తామని చెప్పి అధికారం లోకి వచ్చిన బీ జే పి, బీ ఆర్ ఎస్,కాంగ్రెస్ పార్టీలకు చిత్త శుద్ధి లేదని శనివారం అఖిలపక్ష భేటీలో నేతలు అన్నారు.బయ్యారం సర్వే చేసి ఉక్కుకు పక్వతకు అనుకూలత లేదని కేంద్ర బీజేపీ పాలకులు చెబుతున్నారని, అప్పటి టీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ తాను సింగరేణి కాలరీస్ కంపెనీ ద్వారా ఉక్కు పరిశ్రమను నిర్మిస్థామని అన్నారన్నారు.కాంగ్రెసు పార్టీ అధికారం లోకి వచ్చాక ఉక్కు పరిశ్రమను నెలకొల్పుతామని వాగ్దానం చేశారని తెలిపారు. ఇప్పటికైనా ఉక్కు పరిశ్రమను నెలకొల్పి విభజ హామీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం ఆఫీసు లో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమాశానికి సీపీఎం జిల్లా నేత అబ్దుల్ నబి అధ్యక్షత వహించగ ఈ సమావేశం లో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, తెలంగాణ జన సమితి జిల్లా నేత గోపగాని శంకర్ రావు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, సిపిఐ జిల్లా నేత దేవరకొండ శంకర్, సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్, టౌన్ కార్యదర్శులు తుపాకుల నాగేశ్వరరావు,రాసుద్దిన్, టీడీపీ నేతలు ముద్రగడ వంశీ, సీ హెచ్ రమేష్, సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నేత రాంసింగ్, సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ నేతలు గుండాల వెంకన్న,పృథ్వి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ ఉడుత నేని వెంకట్రావు 33వ వర్ధంతి



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు స్వర్గీయ ఉడుత నేని వెంకట్రావు 33వ వర్ధంతి సిపిఎం మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు హాజరై మాట్లాడుతూ ఉడుత నేని వెంకట్రావు ఆనాటి జమీందారుల,పెత్తందారుల, భూస్వాములు చేసిన అకృత్యాలు, ఆగడాలకు వ్యతిరేకంగా పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కోసం మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారు. ఈ ప్రాంతంలో మార్క్సిస్టు పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఈ గ్రామంలో అమరజీవులు రావి వీర వెంకయ్య, రావి సీతారామయ్య, రావి విశ్వనాథ్, తంగెళ్ళమూడి సత్యాలు బసవ ఆంజనేయులు కొలికి పోగు ఇస్తయ్య కులికి పోగు పిచ్చయ్య కాకర్ల సత్యనారాయణ ఇంకా ఎంతోమంది అమర జీవులు ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని వారిలో వడతనేని వెంకట్రావు ఒక ముఖ్యుడని తన జీవితాంతం ఎర్రజెండాని మోసారని ఘనంగా నివాళులర్పించారు. ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలు మొత్తం తుంగలో తొక్కి మాయ మాటలతో పరిపాలన సాగిస్తున్నారన్నారు. సిపిఎం పార్టీ ఆవిరి అమల కోసం ప్రజలతో కలిపి ప్రజల తరపున పోరాటం చేస్తుందన్నారు. ఈ సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు, మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ, ముష్టిబండ గ్రామ శాఖ కార్యదర్శి కొలికి పోగు శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ మండల నాయకులు కోకలకుంట సత్యనారాయణ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కోకోలకుంట భద్రయ్య, రవి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రావు గంగాధర్ రావు, సిపిఎం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు కొలిక్కి పోగు జగపతిరావు, లచ్చన్న, ప్రశాంత్, నారపోగు అనిల్ కుమార్, రావి వీర వెంకట కుమార్, బసవ శ్రీనివాసరావు, చీకటి వెంకట లక్ష్మీనారాయణ, జగన్నాథపు శ్రీనివాసరావు, తంగేళ్లమూడి రమేష్, గోసి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

### నలుగురిపై కేసు నమోదు



**సుజాతానగర్, సూర్య(మేజర్ న్యూస్)–** మండలం లోని రాఘవపురం బ్రిడ్జి దగ్గర అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాదేవి తెలిపారు. నిందితులు కున్సోత్ దేవా(ట్రాక్టర్ డ్రైవర్),కున్సోత్ రాములు(ట్రాక్టర్ ఓనర్), భానోత్ శివ(ట్రాక్టర్ డ్రైవర్), గుగులోతు ప్రవీణ్(ట్రాక్టర్ ఓనర్) లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమాదేవి మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే వారిపైన కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు మరింత అభివృద్ధి సాధించాలి





### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

### జగన్నాథపురంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాథపురంలో బహుజనుల పూజారుల, శివసత్తుల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగా సీతారాములు హాజరై భవాని మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపించిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడలు నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్టిఏ బోర్డు సభ్యులు జోషి, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ నాగాజయరాం, బానోత్ కుమార్, బానోత్ బాలాజీ, బోడా వాలు, బోడా శివ, మాళోత్ శ్రీకాంత్, మాళోత్ వెంకటేష్, దారావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత ఖమ్మం పర్యటన విజయవంతం





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికెఎస్) గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖమ్మం పర్యటన విజయవంతం జరిగిందని టిబిజికెఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ తెలిపారు. ఉదయం 10 గంటలకు అక్రమ అరెస్టుతో జిల్లా కారాగారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకుడు లక్కినేని సురేందర్ ని పరామర్శించారని తెలిపారు. అనంతరం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సంతు లాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం సప్తపది ఫంక్షన్ హాల్ లో జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవితక్క వెంటా టిబిజికేఎస్ తరపున చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, సెంట్రల్ సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్, ఈ.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి



### కనీస వేతనం రూ 26వేలు, ఈఎస్ఐ అమలు చేయాలి.

### భూక్యా రమేష్ డిమాండ్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం( ఎస్సీ కేఎస్) ఆధ్వర్యంలో శనివారంసమావేశాలు సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులుభూక్యా రమేష్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయినప్పటికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వేతనాలు పెంచకపోవడం వల్ల ధరలు అధికంగా ఉండటం వల్ల కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల పోషణ అస్తవ్యస్తంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు . సింగరేణి పర్మనెంట్ కార్మికులు ఎన్ని గంటలు పనిచేస్తున్నారో అదే గంటల పని కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తుంటే వారికి తగినంత జీతాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ,సింగరేణి యాజమాన్యం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు . ఒకే గమ్యం ఒకే కుటుంబం అంటూ ప్రకటనలు చేస్తూ సింగరేణి సంస్థ అంతా ఒకే కుటుంబం నినాదాలకే పరిమితమయ్యారే తప్ప వారి వేతనాలు విషయంలో శ్రమ చేసే విషయంలో ఒకే పద్ధతి ఎందుకు పాటించడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి శ్రమను గౌరవించి, సింగరేణి లాభాల్లో అత్యధిక భాగం శ్రమ ఉన్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని ఈఎస్ఐ సౌకర్యం ఉండాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ అధ్యక్షులు శ్యాం కుమార్, గూగులోత్ సక్రాం, భాస్కర్, సంజీవరావు, బాలు తదితరులు పాల్గొన్నారు